***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

**తేది : జూలై 29, 2017.**

## దళితులపై దాడులకు వ్యతిరేకంగా వామపక్షాల రాష్ట్ర సదస్సు

**రాష్ట్రంలో వివిధ జిల్లాలలో దళితులపై రకరకాల రూపాలలో జరుగుతున్న దాడులను, కులవివక్షను, భూములనుండి తొలగించడాన్ని ఖండిస్తూ ఈ నెల 31వ తేదీన విజయవాడ యం.బి.విజ్ఞానకేంద్రంలో ఉదయం 10 గం॥లకు జరిగే సదస్సును జయప్రదం చేయాలని 10 వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.**

ప్రకాశం జిల్లా పర్చూరు మండలం దేవరాపల్లి తదితర గ్రామాలలో “నీరు – చెట్టు” పేరుతో ప్రభుత్వం అనేక దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుండి దళితులను తొలగించారు. పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రులో దళితులపై గత మూడు నెలలుగా సాంఘిక బహిష్కరణ కొనసాగింది. చిత్తూరు జిల్లాలో “మహాభారతం” పేరుతో సాగే ఉత్సవాలలో దళితుల పట్ల వివక్ష చూపారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో దళితులపై ప్రతినిత్యం దాడులు, దుర్మార్గాలు సాగుతున్నాయి. చట్టాలను అమలు చేయవలసిన అధికార యంత్రాంగం, పోలీసులు పెత్తందార్ల కొమ్ముగాయడం శోచనీయం. అలాగే ప్రభుత్వ పెద్దలు కూడా పెత్తందార్ల పక్షాన నిలస్తూ కులవివక్షను ప్రోత్సహించడం అన్యాయం. రాష్ట్ర వ్యాపితంగా బాధిత దళితులకు సంఘీభావం తెలిపేందుకు జరిగే ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నాము.

**(జె. ప్రభాకర్)**

సిపిఐ(యం) ఆఫీసు కార్యదర్శి